అందమైన నాలుగంతస్థుల మేడ- రంగురంగుల బల్బుల కాంతిలో మెరిసి పోతోంది. సమయం రాత్రి పది కావస్తోంది. ఆ మేడలోని ఓ గదిని శృంగారంగా అలంకరిస్తున్నారు ముత్తయిదువలు. డన్‌లప్ డబుల్‌కాట్ మీది ఫోమ్ బెడ్‌ని ఒకరు సరిచేస్తూంటే - మరొకరు మల్లెలు జల్లుతున్నారు. పన్నీరు ఒకామె జల్లుతుంటే - గదంతా స్ప్రే చేస్తోంది మరొకామె. అరగంట గడిచింతర్వాత ముసిముసిగా నవ్వుకుంటూ అంతా బయటకొచ్చారు.



మరో నిమిషంలో—

సినిమా హీరోలా వున్న ఓ కుర్రాడు నెమ్మదిగా నడుచుకుంటూ ఆ గదిలో కెళ్ళాడు. ఎన్నో జతల కళ్ళు అతని నడకని, తీరుని గమనిస్తున్నాయి.

తర్వాతి నిమిషంలో—

అచ్చం సినిమా హీరోయిన్లా వున్న ఓ అమ్మాయిని ముత్తయిదువలు ఆ గది దగ్గరకు నడిపించుకొచ్చారు. ఆమె అడుగులు తడబడుతున్నాయి. పెదాలు వణుకుతున్నాయి. కళ్ళల్లో పెళ్ళి కళ-పక్కనే చిన్నగా బెరుకు. ఓ జత కళ్ళు ఆమెని ఆపాదమస్తకం గమనించి ఓకే అనుకున్నాయి. ఆమెని లోపలికి నెట్టి తలుపు గడియ బిగించారు.

"విమలా - రా - అక్కడే నిలబడి పోయావేం?" అంటూ అతను మెల్లగా అడుగులువేస్తూ ఆమెని సమీపించాడు.

"ఏం — సిగ్గా — సిగ్గుపడుతూంటే నీ అందమరింత పెరుగుతోంది," అంటూనే ఆమెని రెండు చేతుల్తో బంధించాడు. ఆమె గువ్వలా అతని కౌగిట్లో వొదిగిపోయింది.

"అవునూ మన మొదటి పరిచయం, మొదటిముద్దు గుర్తుందా" అని అతనడుగుతూంటే ఆమె సిగ్గుల మొగ్గయింది. పాత సంఘటనలన్నీ అతను చెబుతూంటే ఆమె మధురానుభూతుల్లో తేలిపోతోంది. ఇద్దరి కళ్ళల్లోనూ ఏవో కోరికలు కదులుతున్నాయి. అతని చేతులు ఆమె శరీరం పైన యెక్కడెక్కడో కదులుతున్నాయి. అతనంటున్నాడు :

"మన జీవితం నందనవనం కావాలి. బ్రతుకు పాట కావాలి."

అతని చేతుల్లో సన్నని వణుకు వుంది. మెడమీద చేయి కొంచెం క్రిందికి కదిలింది. పిరుదులమీంచి చేయి ముందుకు జరిగింది. అంతే—

విమల అతణ్ని విసురుగా తోసేసింది. వేసుకున్న అలంకారాలు విసిరికొట్టింది. కళ్ళల్లో ఎరుపు జీరలు చోటు చేసుకున్నాయి.

పరుగుపరుగున అంతా వచ్చేశారు. లైట్లన్నీ ఒక్కసారి వెలిగాయి. మంచం మీది మల్లెలు తెల్లబోయాయి. బాల్డ్ హెడ్ మీద రంగుల టోపీ పెట్టినాయన ముందుకు వచ్చి - "ఏంటమ్మాయ్- ఏం జరిగింది."

## మినీ కథా వీధి

"హుఁ జరిగిందేమిటో మీరు చూస్తున్నారుగా- ఈ పెద్దమనిషి చేతు లెక్కడెక్కడో వేస్తున్నాడు- యిలా అయితే మొత్తం కాల్‌షీట్లు కాన్సిల్ చేసుకోవాల్సి వుంటుంది" అంటూ తారాపథంలో వెలుగుతున్న విమల పాత్రధారిణి రాణిశ్రీ అక్కడ్నుంచి విసవిసా వెళ్ళిపోయింది. వెళ్తోన్న ఆమెని చూస్తూ కసిగా పళ్ళు కొరుక్కున్నాడు విమల భర్తగా నటిస్తున్నాయన. సంగతి విన్న నిర్మాత అక్కడే మూర్ఛపోయాడు. ★



"పేరు ?"

"ప్రకాశమండి."

"క్వాలిఫికేషన్."

"బి. కాం; ఫస్ట్ క్లాసండి."

"టైప్ వచ్చా ?"

"రాదండి."

"సారీ మీకు ఉద్యోగం యివ్వలేము"

* * *

"పేరు ?"

"రామారావు సార్."

"క్వాలిఫికేషన్ ?"

"ఎమ్. ఎస్సి. యూనివర్శిటీ ఫస్ట్ సార్."

"టైప్ వచ్చా?"

"హయ్యర్ పాసయ్యానండి."

"షార్ట్ హేండ్ ?"

"సారీ సర్"

"సారీ ! మిస్టర్ ! ఐ కాంట్ హెల్ప్ యూ ! ట్రై ఫర్ అదర్ జాబ్."

* * *

"పేరు."

"కృష్ణమూర్తి సార్."

"క్వాలిఫికేషన్."

"ఎమ్. కాం."

"టైప్ ఏమైనా పాసయ్యారా ?"

"హయ్యర్ గ్రేడ్ పాసయ్యాను."

"షార్ట్ హేండ్?"

"హయ్యర్ పాసయ్యానండి."

"వెరీ గుడ్ .... మరి ఎక్స్‌పీరియన్స్ ఏమైనా ఉందా ?"

"లేదండి."

"మాకు ఎక్స్‌పీరియన్స్‌డ్ కాండిడేట్స్ కావాలి. మీరింకోచోట ప్రయత్నించండి."

* * *

"పేరు."

"సుబ్బారావు."

"క్వాలిఫికేషన్."

"ఇంటర్ ఫెయిల్డ్"

"టైప్."

"రాదు."

"షార్ట్ హేండ్."

"అంటే ఏమిటి ?"

"అనుభవం ఏమైనా వుందా ?"

"దేంట్లో ?"

"ఏమ్ మిస్టర్ ! నీ ప్రవర్తన ఏం బాగాలేదు" ఇంటర్వ్యూ చేసే ఆఫీసర్ కోపంతో మండిపడ్డాడు.

ఇంటర్వ్యూ కొచ్చిన అభ్యర్థికూడా కోపంతో అంతెత్తున లేచాడు. "నాకూ మీ ప్రవర్తన ఏం నచ్చలేదు. ఏదో భీమరాజుగారు వెళ్ళమన్నారని వచ్చాను" అంటూ చిర్రుబుర్రు లాడాడు.

దానితో ఇంటర్వ్యూచేసే ఆఫీసర్‌గారి కోపం పాలపొంగులా చప్పగా చల్లారి పోయింది. "మరి భీమరాజుగారు పంపారని ముందే చెప్పరేం? రేపే ఉద్యోగంలో చేరిపోండి" అంటూ అభ్యర్థికి సవినయంగా మనవిచేసుకున్నాడు. ఆ అభ్యర్థి రొమ్ము విరుచుకొని బయటకు నడిచాడు.

నీతి : పవర్ గలవాడి కాళ్ళు పట్టుకొంటే పనులు త్వరగా పూర్తవుతాయి.


'డబ్బు జాగ్రత్త' అనే సంగతి మరువకండి






అలహాబాద్ బ్యాంక్‌తో ప్రయాణం చేయండి. ట్రావెలర్స్ చెక్కులు నగదుకు బదులు సురక్షితమైన పద్ధతి

అలహాబాద్ బ్యాంక్ ట్రావెలర్స్ చెక్కులు రూ. 100/- & 500/- సంఖ్యామానంలో రుసుము లేకుండా లభిస్తాయి. భారత దేశంలో ఎక్కడైనా సరే జాతీయం చేయబడిన బ్యాంకుల బ్రాంచీలన్నింటిలో మార్చుకోవచ్చును. అంతేకాదు, మీ టిక్కెట్టు చార్జీలు, సరుకు రవాణాఖర్చు చార్జీలు ఇండియన్ ఎర్ లైన్స్, ఈస్టర్న్ రైల్వే(కలకత్తా) మరియు వెస్టర్న్ రైల్వే (అప్పర్ క్లాస్ బుకింగ్ ఆఫీస్)లకు యీ చెక్కులతో చెల్లించవచ్చును.

అలహాబాద్ బ్యాంక్
మీ స్వంత బ్యాంక్
(ఇది భారత ప్రభుత్వ సంస్థ)